

# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

ఉగాది శుభాకాంక్షలు

NAMASTE TELANGANA


గురుకులాలు.. ఉపాధికి మార్గాలు

అందుబాటులో వృత్తివిద్యా కోర్సులు

ఉద్యోగ, ఉన్నత విద్యావకాశాలు

దరఖాస్తులకు 12 చివరితేదీ

-నేటి 'నిపుణ'లో


మంగళవారం TUESDAY 9.4.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 285 ‖ వెల (Price) రూ.6.50


ఉగాది

మంగళవారం, సూర్యోదయం: 6-04, సూర్యాస్తమయం: 6-31. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు చైత్ర మాసం శుక్ల తిథి: పాడ్యమి రాత్రి 8-31 వరకు. నక్షత్రం: రేవతి ఉదయం 7-31, తదుపరి అశ్విని తెల్లవారుజామున 5-05 వరకు. వర్జ్యం: రాత్రి 1-31 నుంచి రాత్రి 2-57 వరకు. రాహు కాలం: పగలు 1-49 నుంచి పగలు 3-22 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-11 నుంచి ఉదయం 11-01 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-10 నుంచి సాయంత్రం 4-00 వరకు. అమృతకాలం: రాత్రి 11-21 నుంచి రాత్రి 12-51 వరకు. తెలుగు సంవత్సరాది, శ్రీరామ (వసంత) నవరాత్రుల ఆరంభం.


PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


• కరువు చిత్రం.. చెరువు ఛిద్రం



కరువుతో చెరువు ఎండిపోయినా.. పంటలను కాపాడేందుకు తండ్లాడుతున్నారు నల్లగొండ జిల్లా ముషంపల్లి రైతులు. బొక్కెనలేసినట్టు బోర్లు వేసి నీళ్ల తోడుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. నిరుటి వరకు నీళ్లతో కళకళలాడిన ఊరి చెరువు ప్రస్తుతం అడుగంటింది. దాని పరిధిలోని 150 ఎకరాల్లో పంటలు ఎండుముఖం పట్టాయి. భూగర్భ జలాల్లేక బోర్లూ వట్టిపోయినయ్. దీంతో చెరువు గర్భంలోనే 50 వరకు బోర్లేసి పైపుల ద్వారా పొలాలకు నీళ్లను తరలిస్తున్నారు.

# మోసం కాంగ్రెస్ నైజం

**అధికారంలోకి రాగానే గ్యారెంటీలను ఎగవేశారు**

**కాంగ్రెస్‌వన్నీ ఫేకులు, లీకులు, ఝూటా మాటలు**

**ఏ రాష్ట్రంలోనూ ఐదేండ్లకు మించి పాలించలేదు**

**తెలంగాణలో ఎన్ని రోజులు ఉంటదో చెప్పలేం:హరీశ్**

సిద్దిపేట, ఏప్రిల్ 8 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): ఆరు గ్యారెంటీలంటూ ప్రజలను కాంగ్రెస్ మభ్యపెట్టిందని, అధికారంలోకి వచ్చాక ఏ హామీ నెరవేర్చకుండా మోసం చేసిందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. 'కాంగ్రెస్‌వన్నీ ఫేకులు, లీకులు.. ఝూటా మాటలు, ప్రచారాలే. సోషల్ మీడియా, టీవీల్లో, పేపర్లలో లీకువార్తలు రాయించుకుంటూ ప్రజలను › 8వ పేజీలో






## తడారిన పొలంలోనే తనువు చాలించాడు

***నాలుగు బోర్లు వేసినా చుక్క నీరు పడలె***


***అప్పులు భారమై ప్రాణం తీసుకున్న రైతు***

***రోడ్డున పడిన దళిత కుటుంబం..***

***రెండు నెలలైనా పట్టించుకోని ప్రభుత్వం***



నిజామాబాద్, ఏప్రిల్ 8 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): రెక్కాడితే కానీ డొక్కాడని దళిత కుటుంబం వారిది. భార్యాభర్తలు కలిసి పని చేస్తేనే వారికి బతుకుదెరువు. కూలీనాలీ చేసుకుంటూ ఉన్న ఒక్క బిడ్డను కష్టం రాకుండా సాదుకున్నరు. బిడ్డ కండ్లముందే ఉండాలని ఇల్లరికం అల్లుడిని చేసుకున్నరు. ఇంకెన్నాళ్లీ కైకిలి బతుకు.. అని ఉన్న రెండెకరాలను సాగు చేయాలనుకున్నరు. ఇదే విషయాన్ని రైతు దుర్గయ్య, భార్య శోభతో పంచుకున్నాడు. సాగుకు వానకాలం ఢోకా లేకపోయినా.. యాసంగికి నీళ్ల కరువు ఉంటదని గుర్తించిండ్రు. నీళ్ల కరువు తీరడానికి పొలంలో బోరు వేద్దామని నిర్ణయించుకుని, తెలిసిన › 2వ పేజీలో




# 23,000 చెరువులు ఖాళీ

## 7,592 చెరువుల్లో సగం కంటే తక్కువ నీటి నిల్వలు

## చెరువుల విస్మరణతోనే ఈ ఏడాది కరువు ఛాయలు

## బోర్లన్నీ విఫలం.. రైతుకు తప్పని దుఃఖం

హైదరాబాద్, ఏప్రిల్ 8 (నమస్తే తెలంగాణ): 'నింగి వానగట్టు నేల కుంగినట్టు.. పారేటి మన ఊరు చెరువు పల్లెకు ఎంత అందమో.. సెరువోయి.. మా ఊరి సెరువు.. ఊరి బరువునంత మోసే ఏకైక ఆదెరువు..' అంటూ పల్లె చెరువుల అందాలను ప్రముఖ కవి గోరేటి వెంకన్న చక్కగా వర్ణించారు. కాకతీయులు నిర్మించిన గొలుసు కట్టు చెరువులు సమైక్యపాలనలో పూర్తిగా విధ్వంసం అయ్యాయి. స్వరాష్ట్రం వచ్చాక కేసీఆర్ 'మిషన్ కాకతీయ' పథకం ద్వారా చెరువులను పునరుద్ధరించి పూర్వవైభవం తీసుకొచ్చారు. అక్కడితో ఆగకుండా ఉమ్మడి పాలకులు విచ్ఛిన్నం చేసిన గొలుసు కట్టు చెరువుల వ్యవస్థను పునఃప్రతిష్ఠ చేయడంలో భాగంగా వాటిని ప్రాజెక్టులతో అనుసంధానించారు. ప్రతి సంవత్సరం జనవరి లేదంటే ఫిబ్రవరిలోనే చెరువులను క్రమం తప్పకుండా నింపేలా చర్యలు చేపడుతూ వచ్చారు. ఫలితంగా మండుటెండల్లోనూ చెరువులు మత్తడులు దుంకాయి. యాసంగి సీజన్‌లోనూ పంటలకు భరోసా లభించింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే చెరువులన్నీ కళతప్పాయి. ప్రాజెక్టుల్లో నీటిని › 2వ పేజీలో

## రైతు ఆత్మహత్యకు అప్పులే కారణం

**అనారోగ్య సమస్యలూ తోడయ్యాయి**

**సీఎం సొంత జిల్లాలో రైతు శ్రీశైలం ఆత్మహత్యపై ప్రభుత్వానికి భూత్పూర్ తహసీల్దార్ నివేదిక**

**కలెక్టర్ ఆదేశాలతో గ్రామానికి వెళ్లి విచారణ**

**1.15 ఎకరాల్లో పంట ఎండినట్టు నిర్ధారణ** › 2

**'నమస్తే తెలంగాణ' కథనమే నిజమని రూఢీ**

**కాంగ్రెస్ నేతల తప్పుడు ప్రచారానికి తెర**








## ఎన్నికల ముందు ఎంతమందిని జైల్లో వేస్తారు? › 10

**తమిళనాడు సర్కార్‌కు సుప్రీం ప్రశ్న**

**సీఎం స్టాలిన్‌ను విమర్శించిన యూట్యూబర్ దురైమురుగన్‌కు సుప్రీంకోర్టు బెయిల్ పునరుద్ధరణ**

## ఉపాధి హామీ రద్దుకు కుట్ర?

**కార్మికుల పనిదినాల్లో భారీ కోత**

**తెలంగాణకు ఈ ఏడాది 8 కోట్ల పనిదినాలే మంజూరు** › 6

## సీఎం రేవంత్‌కు తప్పిన ప్రమాదం

కాన్వాయ్‌లో పేలిన కారు టైర్

సొంత నియోజకవర్గం కొడంగల్‌కు వెళ్తుండగా ఘటన › 11